## డి.బి.ఆర్.సి. విలువలు మరియు విశ్వాసాలు

డి.బి.ఆర్.సి. తన లక్ష్యాలను సాధించుట కొరకు భాగస్వామ్య పక్షాలతో ఈ క్రింది విలువలు మరియు విశ్వాసాల కేంద్రంగా పనిచేస్తుంది. డి.బి.ఆర్.సి. సభ్యులు వారి వ్యక్తిగత మరియు వృత్తి పరమైన పనిలో వీటిని అవలంబించవలసి ఉంటుంది.

## మానవ గౌరవం

కుల, మత, వర్గ, లింగ మరియు వృత్తిపరమైన వివక్ష లేకుండా మనుష్యులందరినీ సమానంగా గౌరవించడం.

## సామాజిక న్యాయం

సామాజిక న్యాయం అంటే ప్రజలందరికీ సమాజంలోని వనరులను సమానంగా అందిపుచ్చుకొనే అవకాశాలను, అధికారాలను కల్పించడం.

## సామాజిక ప్రజాస్వామ్యం

స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావం అనే సూత్రాలను అనుసరించడం.

**మా పోరాటం సంపద కోసమో, అధికారం కోసమో కాదు !**
**మా పోరాటం స్వేచ్ఛ కోసం, మానవ గౌరవాన్ని తిరిగి సాధించడం కోసం !!**

- డా॥ బి.ఆర్. అంబేద్కర్

### Connect us:

apdbrc@gmail.com
72860 45555
dbrcindia
@dbrcap

### Donate us:

DALIT BAHUJAN RESOURCE CENTRE
**Federal Bank**
Arundelpet,14th line, Guntur.
A/c No : 16710100035365
IFSC : FDRL0001671


## దళిత బహుజన రిసోర్స్ సెంటర్

DBRC Dalit Bahujan Resource Centre

డోర్.నం. 4-16-25/6, బండ్లమూడి కాంప్లెక్స్, 4వ లైను, భారత్‌పేట
అమరావతి రోడ్, గుంటూరు-2. ఫోన్: 0863-2254271, 7286045555
ఇ-మెయిల్ : apdbrc@gmail.com | వెబ్‌సైట్ : www.dbrcindia.org


మానవ గౌరవం    సామాజిక న్యాయం    సామాజిక ప్రజాస్వామ్యం



# దళిత బహుజన రిసోర్స్ సెంటర్



DBRC Dalit Bahujan Resource Centre

## అణగారిన వర్గాల
# సాధికారతే ధ్యేయంగా...




## డి.బి.ఆర్.సి. గురించి

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డి.బి.ఆర్.సి.) 1992 లో స్థాపించబడి, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని, దళిత బహుజన కులాల సామాజిక, ఆర్థికాభివృద్ధి మరియు సాంస్కృతిక పరివర్తన కోసం కృషి చేస్తుంది. ప్రత్యేకంగా ఆయా వర్గాల్లోని మహిళలు, పిల్లలపై దృష్టిసారించి పనిచేస్తుంది.

దళిత బహుజనుల జీవితాల్లో మార్పుకోసం అవసరమైన సమాచారాన్ని అందజేయడం, జ్ఞానం మరియు సామర్థ్యాలు పెంపొందించడం కోసం కృషి చేస్తుంది.



కోవిడ్-19 పై పోరు

దళితులు, ఆదివాసీలు, వేస్ట్ పిక్కర్లు మరియు ఇతర అసంఘటిత శ్రామికుల జీవనోపాధులను మెరుగుపర్చడం, అణగారిన వర్గాల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించడం కోసం పనిచేస్తుంది.

## గమనం

దళిత బహుజనులను సామాజిక ఆర్థిక సాధికారత సాధన దిశగా నడిపించడం.

## గమ్యం

దళిత బహుజనులకు మానవ గౌరవం, సామాజిక న్యాయాన్ని సాధించడం, మరియు సామాజిక ప్రజాస్వామ్య స్థాపనకు కృషి చేయడం.

## లక్ష్యం

దళిత బహుజనుల కలలు సాకారమయ్యేందుకు వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను, అవకాశాలను అనుభవించగలిగే సమాజాన్ని సృష్టించడం, వారి కొరకు బలమైన సామాజిక, ఆర్థిక వనరులు అభివృద్ధి చేయడం, వారిని నిర్ణయాధికారంలో భాగస్వాములను చేయడం.

## ముఖ్య వ్యూహాలు

- మానవాభివృద్ధి సూచికలైన విద్య, ఆరోగ్యం, జీవనోపాధి మరియు గౌరవం సాధించేందుకు కృషి చేయడం.
- అణగారిన వర్గాలపై ప్రత్యేకించి మహిళలు, పిల్లలపై జరుగుతున్న హింస, దాడులు, అంటరానితనాన్ని, వివక్షను నిర్మూలించడానికి కృషి చేయడం.
- మహిళా సాధికారత మరియు భద్రత.
- ప్రతికూల పర్యావరణ ప్రభావాలను తొలగించడం/ తగ్గించడం కొరకు పర్యావరణం మరియు వాతావరణ మార్పులపై పనిచేయడం.
- అట్టడుగు వర్గాల సాధికారతకు కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాలను బలోపేతం చేయడం.
- సంఘ నాయకులను క్రియాశీలకంగా సంసిద్ధులను చేయడం, వారి సామర్థ్యాలను పెంపొందించడం
- సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించుట.
- సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం.
- సంఘాల నిర్మాణాలను శక్తివంతం చేయడం.
- దళిత బహుజన దృక్పథాన్ని అభివృద్ధి చేయడం.



బాలల విద్యా చైతన్య కార్యక్రమము

వ్యవసాయ అభివృద్ధి



- వనరుల సమీకరణ.
- దళిత బహుజనులు ఎదుర్కొంటున్న సవాళ్ళపై వివిధ వర్గాలతో నిరంతరం సంప్రదింపులు చేయడం.

## ప్రధాన కార్యక్రమాలు

- అణగారిన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ఉద్దేశించిన నిధులు, పథకాలను వారికి అందేలా చేయడం.
- స్థానిక నాయకత్వాన్ని శక్తివంతం చేయడం.
- దళిత బహుజనులకు మరియు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి శాఖల మధ్య వారధిగా పనిచేయడం.
- సమకాలీన సామాజిక, ఆర్థిక అంశాలపై చర్చాగోష్ఠులు, సెమినార్లు, వర్క్‌షాప్‌లను నిర్వహించడం.
- పరిశోధన మరియు విధానాల అభివృద్ధి.
- నాలెడ్జ్ ప్రొడక్ట్స్‌లైన కరపత్రాలు, హ్యాండ్‌అవుట్‌లు, వాల్ రైటింగ్స్, బుక్‌లెట్స్, ఫ్యాక్ట్ షీట్స్, న్యూస్ లెటర్ మొదలైన వాటిని అభివృద్ధి చేయడం.
- దళిత బహుజనుల అవసరాలు మరియు ఆకాంక్షలకు అనుగుణమైన విధానాల రూపకల్పన కొరకు ప్రభుత్వాలతో కలిసి పనిచేయడం.
- ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయ మరియు పునరావాస కార్యక్రమాలను చేపట్టడం.